Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 46 హైదరాబాద్ 07 గురువారం నవంబర్ 2024 పేజీలు: 8 రూ.3/-




## కుల వివక్ష నిర్మూలనకే కుల గణన: కొండా సురేఖ




**హైదరాబాద్,నవంబర్6(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో కుల వివక్షను పోగొట్టడానికే కుల గణన సర్వే చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సర్వే ద్వారా నష్టపోయిన కులాలలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయా వర్గాలను ఆదుకునేందుకు పనికి వస్తుందని అన్నారు. కొంతకాలంగా కొన్ని కులాలు తీవ్ర వివక్షకు గురవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖీ' కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. ఈ సర్వేతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంతో భాజపాకు ఏం పని అని ప్రశ్నించారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండి.. కుల పత్రంతో ఆయన ఇంటికి వెళ్తే చెబుతారని ఎద్దేవా చేశారు. భాజపా కొన్ని వర్గాలకే న్యాయం చేస్తుందని మంత్రి మండిపడ్డారు.

## చరిత్ర సృష్టించిన డోనాల్డ్ ట్రంప్

**న్యూయార్క్,నవంబర్6(తెలంగాణ వీణ):**

రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టబోతున్న ట్రంప్.. ఓ సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు వరుసగా రెండోసారి విజయం సాధించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే, ఒక నేత అధ్యక్ష పదవి చేపట్టి.. మళ్లీ రెండోసారి ఎన్నికల బరిలో దిగి పరాజయం పాలై మూడోసారి పోటీ చేసి గెలుపొందిన సందర్భాలు చాలా తక్కువ. గత 130 ఏళ్ల అమెరికా చరిత్రలో అలాంటి పరిణామం ఇప్పటి వరకూ చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ఆ రికార్డును ట్రంప్ సాధించబోతున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. ట్రంప్ మెజారిటీ సీట్లను సాధించినట్లు అమెరికా మీడియా పేర్కొంది. కమలా హారిస్ కేవలం 224 ఓట్ల వద్దే కొనసాగుతున్నారు. దీంతో రెండోసారి ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టేందుకు అడుగు దూరంలో ఉన్నారు. ఈ పరిణామాలతో దాదాపు 132 ఏళ్ల తర్వాత సరికొత్త చరిత్ర లిఖించబోతున్నారు. అంతకుముందు గ్రోవెర్ క్లీవ్‌ల్యాండ్ 1884 ఎన్నికల్లో గెలుపొంది అధ్యక్ష పదవి చేపట్టారు. ఆ తర్వాత నాలుగేళ్లకు అంటే 1888 మళ్లీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. అయితే, ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1992లో మళ్లీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. ఆ ఎన్నికల్లో గెలుపొంది రెండోసారి అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత ఇప్పటి వరకూ ఇలాంటి పరిణామం చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ట్రంప్ ఆ ఘనత సాధించబోతున్నారు. గ్రోవెర్ క్లీవ్‌ల్యాండ్ తర్వాత యూఎస్ ఎన్నికల్లో ఈ విధంగా గెలుస్తున్న రెండో వ్యక్తిగా ట్రంప్ నిలవనున్నారు.



## రోడ్ల మరమ్మత్తులో ఇంత నిర్లక్ష్యమా

### అధికారుల తీరుపై కోమటిరెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్,నవంబర్6(తెలంగాణ వీణ):**



వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఎందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్‌అండ్ బీ ఆఫీసర్లపై అగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌అండ్ బీ అధికారులతో రివ్యూ మీటింగ్‌లో అధికారుల తీరుపై మండిపడ్డారు. నిద్రమత్తు వీడి..దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్లు చేయాలని ఆదేశించారు. మాటలు వద్దని రిజల్ట్ మాత్రమే కావాలని అధికారులపై ఫైర్ అయ్యారు. మీరేమో ప్రతి రివ్యూలో రోడ్లు బాగున్నాయని చెబుతారు..ప్రజలు రోడ్లు బాగాలేవంటున్నారని..ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి..నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ప్యాచ్‌వర్క్‌చేయడానికి ఇంత లేట్ ఎందుకు అవుతుందని ప్రశ్నించారు. పార్ట్‌హోల్స్ నింపకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పనితీరుపై ఇకపై ప్రతివారం రివ్యూ చేయాలని చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, స్పెషల్‌సెక్రటరీ దాసరి హరిచందనను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

## గవర్నర్‌తో సిఎం రేవంత్ భేటీ

### కులగణనపై వివరించిన సిఎం

**హైదరాబాద్,నవంబర్6(తెలంగాణ వీణ):**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా గవర్నర్ వర్మకు ఆయన తెలిపారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచేలా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో సీఎం రేవంత్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీతోపాటు ఎంపీలు బలరాం నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్‌భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. 2025లో చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్‌ను సీఎం కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

## స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి

● హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

● బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు

● బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి

02



## ఆర్టికల్ 370 పునరుద్ధరణపై చర్చలు జరపాలి

అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని ఆమోదించిన సభ్యులు

02



## ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు

02

* అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ * భారీమెజార్టీతో రెండోసారి గెలుపు

* కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన

* నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక

**న్యూయార్క్,నవంబర్6(తెలంగాణ వీణ):**

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది.

## వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే

### ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం-ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం

### - కెటిఆర్ ఘాటు హెచ్చరికలు



**హైదరాబాద్,నవంబర్6(తెలంగాణ వీణ):**

ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్టక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. భారీ దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. పొంగులేటి జైలుకు పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు.



## సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే

● దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

● నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ

● విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్

2




## దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు

▶తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

02

▶సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది▶జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

# స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి

హైదరాబాద్,నవంబర్6(తెలంగాణ వీణ):

బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

# సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,నవంబర్6(తెలంగాణ వీణ):

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు

హైదరాబాద్,నవంబర్6(తెలంగాణ వీణ):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధ వారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందని తెలిపారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానిక మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యారు.గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది. గ్రేటర్‌లో నేటి నుంచి 8 వరకు అంటే.. రెండు రోజుల పాటు మొదట ఇంటింటికి వెళ్లి సర్వే సమాచారాన్ని సిబ్బంది ఇవ్వనుంది.




మొదటి పేజీ తరువాయి

# ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు

ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి.అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం

కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెళ్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్‌లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమోక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యం చూపారు. ఏపీ ట్రెండ్స్ ప్రకారం పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినాలలో ట్రంప్ పైచేయి సాధించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇప్పటి వరకు 24 రాష్ట్రాల్లో విజయం సాధించారు. ఇంకా 5 రాష్ట్రాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 17 రాష్ట్రాల్లో విజయం సాధించారు. డొనాల్డ్ ట్రంప్‌కు మెజారిటీ వచ్చిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల అధినేతల శుభాకాంక్షలు చెబుతున్నారు. ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలే శుభాకాంక్షలు తెలిపారు. 'అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు అభినందనలు. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి, మార్గదర్శకత్వం చేస్తాడు' అని అన్నారు.

# వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే

మొదటి పేజీ తరువాయి

వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటా మని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ దేశంలో చట్టాలు ఉన్నాయా? ఇంత బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఈడీ లు విజిలెన్స్ లు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గొట్టంగాళ్లకు భయపడేవాడు ఎవడు లేడు. వీళ్ల అక్రమసంబంధం బయటపెడుతాం. అన్ని ఒక్కటే రోజు బయటపెడితే ఇవాళే దీపావళి పండుగ అయిపోతది. ఇంకా రాయదుర్గంలో 84 ఎకరాలు, ఐవీఆర్సీఎల్ కంపెనీ వ్యవహారాలు.. ఒక్కొకటిగా వీళ్ళ బట్టలు అన్ని విప్పి నగ్నంగా నిలబెట్టే బాధ్యత మా పార్టీది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# ఆర్టికల్ 370 పునరుద్ధరణపై చర్చలు జరపాలి

శ్రీనగర్, నవంబర్ 6 (తెలంగాణ వీణ):



జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 పునరుద్ధరణపై కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు. 2019 ఆగస్ట్ 5న జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అలాగే ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. కాగా, కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన ప్రత్యేక హోదాను పునరుద్ధరించే తీర్మానాన్ని జమ్ముకశ్మీర్ ఉప ముఖ్యమంత్రి సురీందర్ చౌదరి అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టారు. 'జమ్ముకశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృతి, హక్కులను కాపాడే ప్రత్యేక హోదా, రాజ్యాంగ హామీ ప్రాముఖ్యతను ఈ శాసనసభ పునరుద్ఘాటిస్తుంది. ఏకపక్ష తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేసింది. జాతీయ ఐక్యత, జమ్ముకశ్మీర్ ప్రజల ఆకాంక్షలు రెండింటినీ కాపాడాలి. ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోసం ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి' అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.మరోవైపు బీజేపీ ఎమ్మెల్యేలు, సభలో ప్రతిపక్ష నేత సునీల్ శర్మ ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు. 'దేశంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేవాలయం (పార్లమెంట్) ఈ చట్టాన్ని ఆమోదించింది' అని ఆయన అన్నారు. ఈ తీర్మానం ప్రతులను బీజేపీ సభ్యులు చించారు. పేపర్ ముక్కలను వెల్‌లోకి విసిరారు. లంగేట్ ఎమ్మెల్యే షేక్ ఖుర్షీద్ వెల్ లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా మార్షల్స్ అడ్డుకున్నారు. అయితే ఈ గందరగోళం మధ్య స్పీకర్ అబ్దుల్ రహీమ్ రాథర్ ఈ తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. అసెంబ్లీలోని మెజారిటీ సభ్యులు దీనికి మద్దతిచ్చారు. దీంతో ఈ తీర్మానాన్ని సభ ఆమోదించింది. గందరగోళం కొనసాగడంతో 15 నిమిషాల పాటు సభ వాయిదా పడింది.

# సర్వేతో ఏ కార్డులూ పోవు

## ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు యధాతథం

## శంకర్‌పల్లిలో సర్వేకు శ్రీధర్ బాబు శ్రీకారం

రంగారెడ్డి,నవంబర్6(తెలంగాణ వీణ):

తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్సనారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించరన్నారు.ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించి నట్లు తెలుస్తోంది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఓయు జేఏసీ నాయకులు కంచర్ల బద్రి..

**తెలంగాణ వీణ/ఓయూ:**

నూతనంగా ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డిని విద్యార్థి ఉద్యమ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు యూనివర్సిటీ లో నెలకొన్న వివిధ విద్యార్థి సమస్యలు, హాస్టల్ సమస్యలతో పాటు యూనివర్సిటీ రిక్రూట్మెంట్ తదితర విషయాలను రిజిస్టర్ తో చర్చించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిందిగా కోరడం జరిగిందని, రిజిస్టర్ నరేష్ రెడ్డి సానుకూలంగా స్పందించారు అని విద్యార్థి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓయు జేఏసీ నాయకులు కంచర్ల బద్రి , సునీల్ శెట్టి, బుషిపాక గణేష్ మాదిగ, మాతంగి ఓదెలు, చాగాడి నాయుడు,సమ్మయ్య,బుడుమ ఉమాపతి,అడ్వకేట్ ప్రీతం పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అసిస్టెంట్ కుక్స్ పోస్టుల ఖాళీలు

**తెలంగాణ వీణ ములుగు**

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2 అసిస్టెంట్ కుక్స్ పోస్టు ఖాళీ ఉన్నదని నవంబర్ 6%ష్ట్ర% బుధవారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ తెలిపారు. ఇద్దరు అసిస్టెంట్ కుక్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవలసిన వారు తునికి బొల్లారం కేజీబీవీ పాఠశాలలో ఉదయం 9. 00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని ,విద్యా అర్హత పదవ తరగతి పాసై ఉండాలని వారు తెలిపారు.దరఖాస్తులకు ఆఖరి తేదీ నవంబర్ 12%ష్ట్ర% తారీఖు వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## నూతన డి సి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

బుధవారం మూసాపేట్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన , వంశీకృష్ణ కి పూల మొక్క అందించి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు.



## అమిత్ షాతో పవన్కళ్యాణ్ భేటీ

### మర్యాదపూర్వకంగానే కలిశామని వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబర్6(తెలంగాణ వీణ):**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హస్తిన చేరుకున్నారు. తొలిసారి ఏపీ ఉపముఖ్యమంత్రి హోదాలో పవన్ కల్యాణ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి అమిత్ షాతో సమావేశమయ్యారు. దాదాపు 15 నిమిషాల పాటు అమిత్ షాతో పవన్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశం ఇరువురి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. అంతకుముందు పవన్ మీడియాతో మాట్లాడుతూ అమిత్ షాతో మర్యాదపూర్వకంగానే సమావేశమవు తున్నామని తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకూ ఢిల్లీ పెద్దలను కలవలేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.




### నియోజకవర్గంలో మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో

# వేల కోట్ల అభివృద్ధి చేశాము

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**తెలంగాణవీణ – కూకట్ పల్లి...**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓల్డ్ బోయిన్ పల్లి నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి వల్ల, నియోజకవర్గంలోనే అత్యంత మెజారిటీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లో వచ్చిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.కూకట్పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో , స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్యకర్తలు తమ డివిజన్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో, వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామన్నారు. డివిజన్లోని బోయిన్ చెరువు అభివృద్ధి పనులు, రోడ్లు, డ్రైనేజీ పనులు, మంచినీటి వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ,ఎలాంటి సమస్యలను రాకుండా చూసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో , నియోజకవర్గం పైన ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం దారుణమని, అదేవిధంగా అధికారులు పనులు చేయకుండా, నిర్లక్ష్య వైఖరికి పాల్పడుతున్నారన్నారు. డివిజన్లో వీధిలైట్ల కోసం అధికారులను సంప్రదించగా, రెండు నెలల సమయం పడుతుందని చెప్పడం విడ్డూరమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ,ప్రజలు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వంలో 6 గ్యారంటీలను గాలికి వదిలేసి గారడి చేయడం తప్ప, అభివృద్ధిపై దృష్టిసారించలేదని, ప్రభుత్వ ఏర్పడి సంవత్సరకాలం దగ్గరవుతున్న అభివృద్ధి మాత్రం శూన్యమని ఇప్పటికైనా, అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ సమావేశములో ఇర్ఫాన్ , నరేందర్ గౌడ్, మక్కల నరసింగరావు, బాలరాజ్, ఎజాజ్, జంగయ్య, ఉదయ్ యాదవ్, అవినాష్, లలిత, అనురాధ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీలో నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ అదేవిధంగా క్రీడా రిజర్వేషన్లు 3% శాతం పెంచినందుకు గాను స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. అదేవిధంగా డీఎస్సీ లో 1600లు పైగా పీ ఈ టి పోస్టులను పీ డీ పోస్టులను వేసినటువంటి చంద్రబాబు నాయుడుకి స్పోర్ట్స్ స్టూడెంట్లు ఫెడరేషన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కూడా తెలియడం జరిగింది... అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యాయామ విద్య వ్యవస్థను తెలంగాణ గవర్నమెంట్ పూర్తిస్థాయిలో పరిశీలన చేసి ఉన్నతమైన ఆలోచనలతో మొత్తం ప్రక్షాళన చేయాలని వ్యాయామ విద్య ఉపాధ్యాయులను 1600 పైగా పీ ఈ టి అండ్ పీ డీ ఖాళీలను భర్తీ చేయాలని ఈరోజు స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలిపింది ఇతర రాష్ట్రాలలో ఎటువంటి స్పోర్ట్స్ బ్యాక్ గ్రౌండ్ లేకుండా సర్టిఫికెట్లు తీసుకొని వచ్చి చాలామంది నాన్ స్పోర్ట్స్ వాళ్ళు ఉద్యోగాలు సంపాదించడం జరుగుతుంది. దీనివల్ల క్రీడాకారులకు చాలా అన్యాయం జరుగుతుంది.. అందువలన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్ చేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఫౌండర్ శ్రీ శాగంటి రాజేష్ గారు , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సలికంటి%శ్రీ% వినోద్ గారు మరియు ఉస్మానియా యూనివర్సిటీ ఎస్-





ఎస్ఎఫ్ నాయకులు రమేష్ ,ప్రసాద్ ,ప్రశాంత్, మహేష్ సమ్మయ్య, వెంకటేష్ , తిరుమలేష్ జంపన్న తదితరులు పాల్గొనడం జరిగింది.....

## ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ /యాదగిరి గుట్ట:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బట్టే రమాదేవి-రాములు దంపతులు విద్యుత్ శాఖలోని ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న బట్టే రమాదేవి-రాములు దంపతులకు శుభ అభినందనలు తెలిపారు.శాలువా తో సత్కరించి వారి ఉద్యోగ బాధ్యతలను గుర్తుచేశారు.





## బీసీ కులగణన సర్వే ప్రక్రియను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బీసీ కులగణన సర్వే ప్రక్రియ ను యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబనికి సంబంధించిన సర్వే ను ఈ ప్రక్రియ లో నిర్వహిస్తారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్,తదితరులు పాల్గొన్నారు.





## అయోధ్య లో డా.గజల్ శ్రీనివాస్ ఆలపించిన 'గేయ రామాయణం (హిందీ) ఆవిష్కరణ

**తెలంగాణ వీణ,అయోధ్య :**



ప్రఖ్యాత గజల్ గాయకుడు డా.గజల్ శ్రీనివాస్ హిందీ భాషలో,స్వరపరచి అలపించిన "గేయ రామాయణాన్ని" విదుర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ కుమారానంద గిరి మహారాజ్ అయోధ్యలో ఆవిష్కరించారు. శ్రీ శ్రీ కుమారానంద గిరి మహారాజ్ మాట్లాడుతూ డా.గజల్ శ్రీనివాస్ రామాయణాన్ని 17 నిమిషాల నిడివిలో గేయ రూపంలో సామాన్య ప్రజలకు ,భక్తులకు అర్థమయ్యేలా రూపొందించడం అభినందనీయం అని ప్రశంసించారు., రచించిన కల్నల్ తిలక్ రాజ్ జలంధర్ ను అభినందించారు. డా. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ గేయ రామాయణం పరమ పవిత్రమైన పుణ్య క్షేత్రం అయోధ్య లో ఆవిష్కరణ జరగడం నా పూర్వ జన్మ సుకృతమని, ఐదువేల సంవత్సరాల ఘన చరిత్రతో గిరి సంప్రదాయం కలిగిన శ్రీ విదుర ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ కుమారానంద గిరి మహారాజ్ దివ్య హస్తాలతో ఈ గేయ రామాణం లోకార్పణం కావడం ఒక గొప్ప దివ్య అనుభూతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ త్రిపాఠి, అంకిత్ తివారి,బుల్బుల్ పాండే,మెడికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి విమాన గోపురం బంగారు తాపడం కు అంకురార్పణ

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడము వేయుటకు సంకల్పించి ఈరోజు గోపురమునకు కళావరోహణ అనే కార్యక్రమమును దేవస్థాన ప్రధానార్చకులు ఆధ్వర్యంలో, కార్యనిర్వహణాధికారి, అనువంశిక ధర్మకర్త సమక్షంలో వైభవంగా నిర్వహించారు. విశేషంగా గోపుర సుదర్శన చక్రమునకు నవ కలశ స్నపనం గావించి గోపురమున ఆవాహిత దేవతలందరినీ కలశము నందు ఆవాహన చేసుకున్నారు. బంగారు తాపడం పూర్తి అయిన తర్వాత పునః కుంభాభిషేకం గావిస్తారు

## సమగ్ర కుటుంబ సర్వేని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్టపట్టణంలో గల బీసీ కాలనీలో సమగ్ర కుటుంబ సర్వేని ప్రారంభించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి అడిషనల్ కలెక్టర్ గంగాధర్, మరియు యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, ఏ ఎం సీ ఛైర్మెన్ చైతన్య రెడ్డి, వైస్ చైర్మన్ మధర్ గౌడ్,,మున్సిపల్ కౌన్సిలర్స్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, ముక్కర్ల మల్లేష్ యాదవ్, బిట్టు సరోజ హరీష్,, పట్టణ అధ్యక్షులు బన్దారపు బిక్షపతి గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు





## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ ఆకుల అమర్నాథ్ మరణం

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆకుల అమర్నాథ్ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న పలువురు పోలీస్ సిబ్బంది, ఆయన స్నేహితులు గుర్రం గూడా లోని ఆయన నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఎంతో సౌమ్యుడు, అందరితో స్నేహంగా ఉండే అమర్నాథ్ మృతితో ఈ ప్రాంతం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.





## వైబ్స్ హెల్త్ కేర్ సెంటర్లో రామ్ గోపాల్ వర్మ ఐస్క్రీమ్ సినిమా హీరోయిన్ తేజస్వీ అందంగా కావాలనేకునే వారికి వైబ్స్ సౌందర్య సేవలు

**తెలంగాణ వీణ తార్నాక:**

హబ్సిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన వైబ్స్ హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవంలో బుధవారం రామ్ గోపాల్ వర్మ ఐస్క్రీమ్ సినిమా హీరోయిన్ తేజస్వీ మదివాడతో పాటు పలువురు మోడల్స్ సందడి చేశారు. అక్కడ అందిస్తున్న సేవలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తేజస్వీ మాట్లాడుతూ వివాహాలకు ప్రిపేర్ అవుతున్నవారికి, లేదా అందంగా తయారు కావాలనుకుంటున్నవారికి అన్నిరకాలైన సౌందర్య సేవలకు వైబ్స్ హెల్త్ కేర్ సెంటర్ కేరాఫ్ అన్నారు. హెల్త్ కేర్, వెల్నెస్, డెర్మటాలజీ, హెయిర్ కేర్,సమగ్ర సౌందర్య సేవలకు వైబ్స్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. రోజు రోజుకు మహిళలు తమ అందంపై మరింత శ్రద్ధతీసుకుంటున్నారని దాని కోసం ఈ లాంటి సెంటర్లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైబ్స్ హెల్త్ కేర్ వ్యవస్థాపకులు గీతాచౌదరీ, లలితాజైన్ తదితరులున్నారు.





## ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా ప్రొ. నరేష్ రెడ్డి, ఒఎస్డీ గా ప్రొ. జితేందర్ నాయక్ నియామకం పట్ల హర్షం

### రిజిస్ట్రార్ మరియు ఓఎస్డీ ల ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి





**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా నూతనంగా నియమించబడిన ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి, ఒఎస్డీ గా నియామకం అయిన ప్రొ జితేందర్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించిన ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అకడమిక్ మరియు అడ్మినిస్ట్రేషన్ పరంగా అనుభవమున్న ప్రొ. నరేష్ రెడ్డిని రిజిస్ట్రార్ గా మరియు ఒఎస్డీ గా ప్రొ. జితేందర్ నాయక్ గారిని నియమిచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ఆకాంక్షలకు అనుగుణంగా ఓయూ లో తమ పాలన ఉండాలని కోరారు. అంతేకాకుండా విద్యార్థులు, ఆచారుల సమస్యల ను సత్వరమే పరిష్కరించేలా పాలన ఉండాలని అన్నారు. నూట ఏడూ సంవత్సరాల ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ట ను పెంచేవిధంగా పాలన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపారావు (ఎవిఎస్),అరుణ్, శరత్, శ్రీనివాస్, రవి, సంతోష్, మహేష్, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య లో డా.గజల్ శ్రీనివాస్ ఆలపించిన 'గేయ రామాయణం (హిందీ) ఆవిష్కరణ

**తెలంగాణ వీణ, అయోధ్య:**

ప్రఖ్యాత గజల్ గాయకుడు డా.గజల్ శ్రీనివాస్ హిందీ భాషలో ,స్వరపరచి అలపించిన "గేయ రామాయణాన్ని" విదుర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ కుమారానంద గిరి మహారాజ్ అయోధ్యలో ఆవిష్కరించారు. శ్రీ శ్రీ కుమారానంద గిరి మహారాజ్ మాట్లాడుతూ డా.గజల్ శ్రీనివాస్ రామాయణాన్ని 17 నిమిషాల నిడివిలో గేయ రూపంలో సామాన్య ప్రజలకు ,భక్తులకు అర్థమయ్యేలా రూపొందించడం అభినందనీయం అని ప్రశంసించారు., రచించిన కల్నల్ తిలక్ రాజ్ జలంధర్ ను అభినందించారు. డా. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ గేయ రామాయణం పరమ పవిత్రమైన పుణ్య క్షేత్రం అయోధ్య లో ఆవిష్కరణ జరగడం నా పూర్వ జన్మ సుకృతమని, ఐదువేల సంవత్సరాల ఘన చరిత్రతో గిరి సంప్రదాయం కలిగిన శ్రీ విదుర ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ కుమారానంద గిరి మహారాజ్ దివ్య హస్తాలతో ఈ గేయ రామాణం లోకార్పణం కావడం ఒక గొప్ప దివ్య అనుభూతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ త్రిపాఠి, అంకిత్ తివారి, బుల్బుల్ పాండే, మెడికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
జనరల్
07 గురువారం నవంబర్ 2024

# ఖచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహించాలి

## పిఏసి చైర్మన్ అరెకెపూడి గాంధీ





**తెలంగాణవీణ – కూకట్ పల్లి....**

అధికారులు ఖచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహించాలని,ఎక్కడ ఏ పొరపాటు జరుగకుండా, అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరిన పిఏసి ఛైర్మన్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి జరుగనున్న సమగ్ర కులగణన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో, వివేకానంద నగర్ లోని సప్తగిరి కాలనీ లో గల పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ఇంటికి ,కూకట్ పల్లి డీసీ కృష్ణయ్య ,జిహెచ్ఎం సి అధికారులు స్టిక్కర్ అంటించడం జరిగింది, ఈ సందర్భంగా పిఏసి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ, దేశ చరిత్రలో తొలి సారిగా ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సమగ్ర కుల గణన చేపట్టడం జరిగింది అని,ఇది చాలా గొప్ప విషయం అని, ఎన్నో ఏండ్ల కళ నేటీతో నెరవేరబోతుందని, సమగ్ర కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నామని అన్నారు, ఈ సమగ్ర కులగణన ద్వారా బడుగు బలహీన వర్గాలకు, వెనుకబడిన తరగతుల కులాల జాబితాను సిద్ధం చేసి,అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా మంచి నిర్ణయం తీసుకోవడం జరిగిందని ,ఇది శు భపరిణామం అని తెలియచేసారు.అధికారులు ఖచ్చితత్వం తో కూడిన సర్వే నిర్వహించాలని,ఎక్కడ ఏ పొరపాటు జరుగకుండా, అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు.ప్రజలు కూడా కులగణన కోసం వచ్చిన అధికారులకు పూర్తిగా సహకరించాలని, నిజాలు మాత్రమే చెప్పాలని, అప్పుడే సరైన కుల జాబితా రూపొందుతుందని ,ప్రతి ఒక్కరు కులగణన కార్యక్రమంలో పాల్గొని పూర్తి వివరాలు అందించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

# ఘనంగా ప్రముఖ న్యాయవాది శ్రీహరి జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక వారి నివాసంలోని మంగళవారం ఘనంగా ప్రముఖ న్యాయవాది శ్రీహరి జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అలాగే పలు కాలనీ వాసులు వారిని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకం భరత్ కుమార్, వంశీకృష్ణ రెడ్డి, సుధాకర్, గోపాలకిషన్, తదితరులు పాల్గొన్నారు



# ఆర్ సి సి పైప్ లైన్ పనులు ప్రారంభం.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## కార్పొరేటర్ మేకల

## సునీత రాము యాదవ్

**తెలంగాణ వీణ , మల్కాజిగిరి..**

నియోజకవర్గంలోని అన్ని డివిజన్ ల అభివృద్ధి కోసం కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు బుధవారంగౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని న్యూ మిర్జాలగూడా లోని జాతీయ సేవ సంఘ నుంచి చిన్మయి మార్గ్ వరుకు 1కోటి 20 లక్షల తో %=జజ% పైప్ లైన్ ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి , గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ప్రాంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి డివిజన్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధి కోసం, ఎమ్మెల్యే సహకారంతో తన వంతు కృషి చేస్తున్నారు .ఈ కార్యక్రమంలో %స్త్రప్తఎషి% అధికారులు %ణజు% లౌక్య , %ూజు% దివ్య జ్యోతి , వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం గౌతమ్ నగర్ డివిజన్ నాయకులు , మహిళా నాయకులు , కాలనీ వాసులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి దేవస్థాన స్వామివారి దర్శనం కి రావడం హర్షనీయం..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

సిఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి ముఖ్యమంత్రి హెూదాలో రావడం హర్షనీయం అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. యాదగిరిగుట్టకు రానున్న సీ ఎం రేవంత్ రెడ్డి ఇక్కడి ప్రాంతానికి ఏం చేస్తారో కూడా స్పష్టంగా హామీ ఇవ్వాలని కోరారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ హయాంలో గుట్టపైన అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ నేతలు ఆ అవినీతిపై ఇప్పటివరకూ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదో తెలపాలన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా షాపులు ఇండ్లు కోల్పోయిన వారికి ఇంతవరకూ ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని వారికి కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యాదగిరిగుట్ట అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఎన్నికల హామీలలో భాగంగా పట్టణంలోని బ్రిడ్జిని తొలగిస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటివరకూ చర్యలు తీసుకోలేదని అన్నారు. కొండపైన కొత్తగా షాప్ లను కేటాయిస్తున్నట్లు తెలుస్తుంది దీంట్లో స్థానిక బారీగా ముడుపులు ముడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి మరియు మూసీ విషయంలో పునరుజ్జీవనం అయినా ప్రక్షాళన అయినా ఏదైనా భారతీయ జనతా పార్టీ సపోర్ట్ చేస్తుందని, మూసీ సుందరీకరణకు బిజెపి వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు. కానీ మూసీ పునరుజ్జీవనానికి లక్షా యాభై వేల కోట్లు అంటున్నారు కానీ అవన్నీ ఎక్కడినుండి తెస్తారని, ఇప్పటికే కేవలం 10 నెలల్లో 70 వేల కోట్ల అప్పు చేసిన మీరు లక్షా యాభై వేల కోట్లు ఎక్కడి నుండి తెస్తారో చెప్పాలన్నారు. మూసీ పునరుజ్జీవనానికి సంబందించి ఇప్పడివరకు డిపిఆర్ లేకుండానే టెండర్లు ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలకు న్యాయం చేసిన తరువాతనే ముందుకు వెల్లాలని సూచించారు. మూసీ వెంట పేదల ఇండ్లు తొలగించకుండానే మూసికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి సుందరీకరణ చేయాలని సూచించారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతగాక మూసీ ప్రక్షాళన అని, హైడ్రా అని ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. మూసీ పేరుతో పేద ప్రజలకు అన్యాయం చేస్తే బిజెపి మాత్రం ఊరుకోదని పేదల పక్షాన పోరాడతామని హెచ్చరించారు.



మూసీ పేరుతో బిఆర్ఎస్ చేసిన మోసాన్నే కాంగ్రెస్ కూడా చేస్తుందని అన్నారు. కేవలం సోనియా అల్లుడు రాబర్ట్ వాద్రాకు మూసీ ప్రాజెక్టు అప్పగించడం కోసమే అని దుయ్యబట్టారు. ఇక మంత్రులు, భువనగిరి ఎంపి సియోల్ వెళ్లి చుంగ్ చాంగ్ కాలువను సందర్శించారని కానీ సియోల్ పట్టణ జనాభా ఎంత ఆ నది విస్తీర్ణం ఎంత అనేది కూడా ఆలోచించాలని అన్నారు. కేవలం వినోదం కోసం పర్యటనకు వెళ్లారు తప్ప ఆ పర్యటన వల్ల ఒరిగేదేం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కార్యదర్శి కాదురి అచ్చయ్య, రాష్ట్ర సెల్. మెంబర్ రచ్చ శ్రీను ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పక్కిరు రాజేందర్ రెడ్డి కర్రె ప్రవీణ్, ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్, లెంకల్పల్లి శ్రీనివాస్, పలుగుల సురేష్, మందోజు నరేష్, వాల్మీకి అజయ్, బూడిద నవీన్, దోమట నరేష్, కర్రె శ్యామ్, గడ్డమీది శ్రీకాంత్, కర్రె లక్ష్మయ్య, వంగ శ్రీకాంత్, భోగ అజయ్,పాల్గొన్నారు

# డోనాల్డ్ ట్రంప్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు

## ఇరు దేశాల మధ్యసంబధాలు బలపడాలని ఆకాంక్ష

**అమరావతి,నవంబర్6(తెలంగాణ వీణ):**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. తమ దేశాన్ని ముందుకు నడిపించే ప్రక్రియలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ట్రంప్ మొదటి పదవీ కాలంలో ఇండో-యూఎస్ సంబంధాలు గణనీయంగా బలోపేతమయ్యాయని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రధాని మోదీ, ట్రంప్ నాయకత్వంలో రెండు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. రెండు దేశాలు పరస్పర సహకారాన్ని పెంపొందింప జేసుకుంటాయని విశ్వసిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అన్‌స్టాపబుల్ విజయం అందుకున్న రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొన్న వారందర్నీ బాలకృష్ణ అభినందించారు.






తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
07 గురువారం నవంబర్ 2024
జనరల్

# జిల్లాలో మొదలైన సర్వే

## ఇంటింటికీ స్టిక్కర్లు అతికించిన ఎన్యుమరేటర్లు

## 9వ తేదీనుంచి పూర్తి వివరాలు సేకరణ

**నిజామాబాద్,నవంబర్6(తెలంగాణ వీణ):**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు రేవంత్ సర్కార్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో ఎన్యుమరేటర్లు తొలిరోజు తమకు కేటాయించిన ఇళ్లకు స్టిక్కర్లు అతించే పని చేపట్టారు. ఇలా ఇంటికి స్టిక్కర్లు అతికించాక 9వ తేదీ నుంచి కుటుంబాల వివరాలు సేకరిస్తారు. ఏయే ప్రశ్నలు అడిగేది కరపత్రం రూపంలో అందచేస్తున్నారు. సర్వే కోసం 80 వేల మంది ఇన్యుమరెటర్లు, 18 వేల మంది సూపర్ వైజర్లకు శిక్షణ పూర్తి అయ్యింది. సిబ్బంది..ఇంటింటికి వెళ్లి స్టిక్కర్స్ అంటించి సర్వే సమాచారం ఇన్యుమారేటర్లు ఇస్తున్నారు. నవంబర్ 9 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మొదలు పెట్టనున్నారు. సర్వేలో మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబ సమాచారం సేకరణ ఉంటుంది. అందులో 56 ప్రధాన ప్రశ్నలు కాగా.. మరో 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. రెండు పార్టులుగా పార్టు-1, పార్టు-2గా ఎనిమిది పేజీల్లో సర్వే పత్రాలను సిద్ధం చేశారు. పార్టు-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు ఉంటాయి. సర్వేలో సాధారణ, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, రాజకీయ, కుల సమాచారం సేకరణ ఉంటుంది. పార్టు-2లో కుటుంబ వివరాలను సేకరిస్తారు. ఇందులో మొత్తం 17 ప్రశ్నల్లో ఏడు ప్రధాన ప్రశ్నలు ఉండగా, మిగిలినవి అనుబంధ ప్రశ్నలు ఉండనున్నాయి. సర్వే సందర్భంగా ఫొటోలు తీయడం - పత్రాలు తీసుకోవడం లాంటివి ఉండవు. కుటుంబం మొత్తం ఉండాల్సిన అవసరం లేదు. కుటుంబ యజమాని వివరాలు అందిస్తే చాలు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు ఇన్యుమరేటర్లు సేకరించనున్నారు. ఏ రోజు వివరాలు అదే రోజు కంప్యూటర్‌లో నమోదు కానున్నాయి. డిసెంబర్ 8 వరకు సర్వే పూర్తి అవనుంది. డిసెంబర్ 9న ప్రభుత్వానికి రిపోర్ట్ అందజేస్తారు. కులగణన కోసం డెడికేషన్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాగా.. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా కులాలవారీగా.. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి స్థితిగతులపై సమాచారాన్ని సేకరించనుంది. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ చాలాకాలంగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, అందుకు కేంద్రం సుముఖంగా లేకపోవడంతో.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. అందులో భాగంగానే.. రాష్ట్ర పౌరులకు సంబంధించి కులాలవారీగా సమగ్ర వివరాలు సేకరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి.. తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయడమే ఈ సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచనున్నారు.

# గోదావరి జలాల తరలింపులో కీలక నిర్ణయం

## గండిపేట, హిమాయత్ సాగర్‌లకు గోదావరి జలాల తరలింపు

## కేశవాపూర్ రిజర్వాయర్ టెండర్ రద్దు చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,నవంబర్6(తెలంగాణ వీణ):**

గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేన్, అర్బన్ డెవెలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించనున్నారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా ప్లాన్‌ను సిద్ధం చేశారు. అయితే ఆరేం÷-లదై పనులు ప్రారంభంకానీ పరిస్థితి. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు

సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదని రేవంత్ సర్కార్ చెబుతోంది. గత ప్రభుత్వం హయాంలో ఈ టెండర్లను మెఘా కంపెనీ దక్కించుకుంది. అయితే టెండర్లను దక్కించుకున్నప్పటికీ పనులు చేపట్టకుండా మేఘా కంపెనీ వదిలేసింది. 2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని.. 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటి వరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్?, హిమాయత్ సాగర్? నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, నవంబర్ 6 (తెలంగాణ వీణ):**

అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతున్నాయి. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాలన్నీ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగానే ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. తాజా ట్రెండ్ ప్రకారం.. ట్రంప్ మెజారిటీ మార్క్ 270 ఓట్లను సాధించారు. దీంతో ట్రంప్‌నకు శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం డొనాల్డ్ ట్రంప్‌కు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. చరిత్రాత్మక విజయం పొందిన నా మిత్రుడికి హృదయపూర్వక అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. 'చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన నా మిత్రుడు డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక అభినందనలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు అనుగుణంగా.. భారత్, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మన సంబంధాలకు పునరుజ్జీవం కల్పించడానికి నేను ఎదురుచూస్తున్నాను. ప్రజల అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ శాంతి, సుస్థిరత్వం కోసం కలిసి పనిచేద్దాం' అంటూ రాసుకొచ్చారు. ఈ ట్వీట్‌కు గతంలో పలు వేదికల్లో ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోదీ పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది.

మరోవైపు ఎన్నికల ఫలితాలపై ట్రంప్ స్పందించారు. ఈ మేరకు ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. తన గెలుపు రాజకీయ విక్టరీ అని పేర్కొన్నారు. అసాధారణ, శక్తివంతమైన తీర్పును అమెరికా ప్రజలు అందించినట్లు ట్రంప్ తెలిపారు. తమ జీవితాల్లో ఇదో ముఖ్యమైన రోజు అని ఓటర్లు భావిస్తారని ఆయన చెప్పారు. అమెరికా చరిత్రలో ఇది స్వర్ణయుగం కాబోతుందన్నారు. ఈ అత్యద్భుత విజయం అమెరికా ప్రజలకు చెందుతుందని, దీంతో అమెరికాను మరోసారి మళ్లీ ఉన్నతంగా నిలిపే అవకాశం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సెనేట్‌లోనూ తమ పార్టీ విజయం సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. దేశానికి జరిగిన గాయాలకు చికిత్స చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. బోర్డర్ సమస్యలను పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.

# జార్ఖండ్‌లో ఉత్కంఠంగా ఎన్నికలు

## పోటాపోటీగా బిజెపి,కాంగ్రెస్ ప్రచారం

**రాంచీ,నవంబర్6(తెలంగాణ వీణ):**

జార్ఖండ్‌లో ఉన్నవి 81 సీట్లే. అక్కడ రెండువిడతల్లో ఈనెల 13, 20 తేదీల్లో పోలింగ్ జరపాలని ఎన్నికల సంఘం నిర్ణయించుకుంది. దీంతో ప్రచారహోరు సాగుతోంది. ఆదివాసులను విస్మరించినందునే అధికారాన్ని చేజార్చుకున్నానని బీజేపీ నమ్ముతున్నందున ఈ మారు వారి ఓట్లను సైతం అధికంగా కొల్లగొట్టేందుకు విశేషమైన ప్రయత్నం చేస్తోంది. జార్ఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి)ని అమలుచేస్తానని ప్రకటించిన ఆ పార్టీ దానినుంచి ఆదివాసులను మాత్రం మినహాయించింది. ఇందుకు పూర్తిభిన్నంగా జెఎంఎం ఆదివాసులకు 1932 నాటి ఖతియాన్ విధానం ఆధారంగా సర్నామత నియమావళి ని అమలుచేసి ఒక ప్రత్యేక ఆదివాసీ మత గుర్తింపునకు హామీ పడుతోంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఐదు ఎస్టీ రిజర్వుడు సీట్లనూ ఇండియా బ్లాక్ గెలుచుకున్న విషయం తెలిసిందే. జెఎంఎం-కాంగ్రెస్ కూటమి ఏలుబడిలో అన్ని రకాలుగా అన్యాయమైపోయిన ఆదివాసుల ప్రయోజనాలను పరిరక్షించేది తానేనని బీజేపీ చెబుతోంది. ఇక భూకుంభకోణంలో హేమంత్ సొరేన్ అరెస్టు, సుప్రీంచొరవతో విడుదల కావడం, హేమంత్ భార్య కల్పనా సొరేన్ తెరమీదకు రావడం ఇత్యాది పరిణామాలు నిజానికి జెఎంఎంకు కొత్తశక్తిని ఇచ్చాయి. మహిళా ఓటర్లను ఆమె బలంగా ఆకర్షించగలుగుతున్నదని అంటారు. అయితే, ఓబీసీలు, ఎగువకులాల ఓట్లు అధికంగా బీజేపీపక్షాన ఉన్నందున ఇండియా కూటమిని ఆదుకోవాల్సింది ప్రధానంగా రాష్ట్రజనాభాలో దాదాపు 27శాతంగా ఉన్న ఆదివాసులే. హేమంత్ సొరేన్ మీద కేసులు, అనంతరం చంపయ్ సొరేన్ బీజేపీలో చేరడం ఇత్యాది పరిణామాల మీద జార్ఖండ్ వాసులు ఏ తీర్పు ఇచ్చారో నవంబరు 23న తేలుతుంది.

# వాట్సాప్‌లో మరో సౌకర్యం

## రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఆప్షన్

**న్యూఢిల్లీ,నవంబర్(తెలంగాణ వీణ):**

వాట్సాప్ యూజర్ల భద్రతను దృష్టిలోఉంచుకొని ఎప్పటికప్పుడు వారికి మెరుగైన ఫీచర్లు అందించడం జరుగుతోంది. అలాగే భద్రత పరంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు పలు సదుపాయాల్ని తీసుకొచ్చిన ఎ÷-లాట్‌ఫామ్ తాజాగా ఇమేజ్‌ల మూలాలను గుర్తించే పనిలో పడింది. దీనికోసం రివర్స్ ఇమేజ్ సెర్చ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. వాట్సప్‌లోని చిత్రాల కోసం మెసేజింగ్ యాప్ ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో వాట్సప్‌లోనే నేరుగా ఇమేజ్ గురించి సెర్చ్ చేయొచ్చు. ప్లాట్‌ఫామ్‌లో నేరుగా ఈ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇతర యాప్ లేదా బ్రౌజర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వాట్సప్ ద్వారా షేర్ చేసే కంటెంట్‌కు పారదర్శకతను మెరుగుపరచడమే ఈ ఫీచర్ లక్ష్యం. వాట్సప్ చాట్‌లో ఇమేజ్‌ని ఓపెన్ చేయగానే పైన కుడివైపున త్రీ డాట్స్ మెనూ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే పలు ఆప్షన్లు దర్శనమిస్తాయి. దాన్ని క్లిక్ చేయగానే ఒక పాపప్ ఓపెన్ అవుతుంది. అందులో క్లిక్ చేసి రివర్స్ ఇమేజ్ సెర్చ్‌ను మొదలుపెట్టొచ్చు. అయితే ఇలా వెబ్ సెర్చ్ కోసం గూగుల్‌కు పంపే ఫొటోలు గోప్యంగా ఉంటాయని, మెటాతో షేర్ అవ్వవంటూ వాబీటా ఇన్ఫో స్పష్టం చేసింది. ఇక ఇమేజ్ గురించి సెర్చ్ చేయగానే దానికి సంబంధించిన మూలం, ఆ ఫొటో ఎక్కడినుంచి వచ్చింది, ఆన్‌లైన్‌లో ఈ ఫొటో వినియోగించిన ఇతర సందర్భాలు.. ఇలా అన్నీ కనిపిస్తాయి. అంతేకాదు ఆ ఫొటోను ఎడిట్ చేశారా, తప్పుదారి పట్టించేలా మార్చాలా అనే విషయాన్ని కూడా తెలుసుకోవచ్చు. కచ్చితత్వాన్ని అంచనావేయడం సులభతరం కానుంది. మొదటి బీటా యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి రానుందని వాబీటా ఇన్ఫో తన బ్లాగ్‌లో పంచుకుంది. సంబంధిత ఫొటోను పోస్ట్ చేసింది. రానున్న వారాల్లో ఇది అందరికీ అందుబాటులోకి రానుందని వెల్లడించింది.

# బాలికను కారులో తీసుకెళ్లి మర్చిపోయిన జవాన్

## ఊపిరాడక బాలిక మృతి

**లక్నో, నవంబర్ 6 (తెలంగాణ వీణ):**

బాలికను కారులో తీసుకెళ్లిన ఆర్మీ వ్యక్తి అందులో మరిచిపోయాడు. కారు డోర్ లాక్ చేసి ఫ్రెండ్స్‌తో వెళ్లిపోయాడు. దీంతో ఊపిరాక ఆ చిన్నారి మరణించింది. ఆర్మీ అధికారి అయిన బాలిక తండ్రి ఫిర్యాదుతో ఆ ఆర్మీ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హర్యానాలోని జింద్ జిల్లా నిదానీ గ్రామానికి చెందిన సోంబీర్ పూనియా గత నాలుగేళ్లుగా మీరట్‌లోని ఆర్డినెన్స్ యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఫజల్‌పూర్‌లోని ఆర్మీ కాలనీలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. మూడేళ్ల వర్తిక, మూడు నెలల భవి అతడి కుమార్తెలు. కాగా, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన లాన్స్ నాయక్ నరేష్ అదే ఆర్మీ క్వార్టర్స్‌లో నివసిస్తున్నాడు. సోంబీర్ కుటుంబానికి పరిచయం ఉన్న అతడు అక్టోబర్ 30న ఇంటి బయట ఆడుకుంటున్న వర్తికను చూశాడు. ఆ చిన్నారిని తన కారులో బయటకు తీసుకెళ్తానని సోంబీర్ భార్య రీతూకు చెప్పాడు. తొలుత నిరాకరించిన ఆమె ఆ తర్వాత అంగీకరించింది. మరోవైపు నరేష్ ఆ బాలికను తన కారులో తీసుకెళ్లాడు. కంకేర్‌ఖేడాలో రోహటా రోడ్డు వద్ద కారు ఆపాడు. పాపను కారులో మరిచి డోర్ లాక్ చేశాడు. ఫ్రెండ్స్‌ను కలిసి పార్టీలో బిజీ అయ్యాడు. ఆ తర్వాత డ్యూటీకి వెళ్లిపోయాడు. అయితే తమ పాప ఇంటికి చేరకపోవడంతో ఆర్మీ అధికారి సోంబీర్ కుటుంబం ఆందోళన చెందింది.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రద్శంపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

Lion Satyanarayana
Email : infocheckintours@gmail.com
చెక్ ఇన్ ఎయిర్ ట్రావెల్స్
ALL DOMESTIC & INTERNATIONAL AIR TICKETS
★ TOUR PACKAGES ★ MONEY TRANSFER
★ FOREX ★ PASSPORT&VISA
Check-In
AIR TRAVELS
eMail.checkinairtravel@gmail.com, www.checkinairtravels.com
Add: GLOBE ARCADE, FLAT NO-101-B, OPP. ECIL BUSSTAND
ECIL MAIN ROAD, HYDERABAD -62
7569615757, 9618391333, 040 40203141





# ట్రంప్‌తో కలసి గోల్ఫ్ ఆడిన ధోనీ

## వైరల్‌గగా మారిన వీడియో

అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జయకేతనం ఎగురవేశాడు. ఈ సమయంలో ట్రంప్ ప్రచారపర్వం.. అతడి విజయోత్సవ సభతో పాటు ట్రంప్‌కు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. వీటిలో ఓ వీడియో మాత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందులో ఉన్నది ఎవరంటే..? భారత జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ. ట్రంప్‌తో కలిసి ధోనీ గోల్ఫ్ ఆడుతున్న వీడియో అది. నేషనల్ గోల్ఫ్ క్లబ్‌లో తీసిన ఈ వీడియో గా గుర్తించారు. టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీ 2023లో యూఎస్ ఓపెన్ టోర్నీ చూసేందుకు అమెరికా వెళ్లాడు. కార్లోస్ అల్కరాజ్, అలెగ్జాండర్ జ్వెరెవ్‌ల మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించిన మహీభాయ్ అనంతరం సరదాగా ట్రంప్‌తో కలిసి గోల్ఫ్ ఆడాడు. ఆ తర్వాత ఆయనతో కలిసి ఫొటోలు కూడా దిగాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ చారిత్రాత్మక విజయం సాధించాడు. ఈ తరుణంలో భారత దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీతో ట్రంప్ కలసి ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ధోనీతో కలసి ట్రంప్ గోల్ఫ్ ఆడుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గతేడాది సెప్టెంబర్‌లో వెకేషన్ కోసం ధోని యూఎస్‌కు వెళ్లిన సమయంలో ట్రంప్‌ను కలిశాడు. వీళ్లిద్దరూ కాసేపు గోల్ఫ్ ఆడారు. అప్పుడు తీసిన వీడియో ఇప్పుడు డొనాల్డ్ ఎన్నికల్లో గెలవడంతో మళ్లీ వైరల్ అవుతోంది.



# జెడ్డా వేదికగా ఐపిఎల్ వేలం

## వేలంలో 1,574 మంది క్రికెటర్లు పేర్లు నమోదు



క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2025 మెగా వేలం నవంబర్ 24, 25 తేదీల్లో జరగనుందని బీసీసీఐ ఇప్పటికే ప్రకటించింది. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా నిర్వహించనున్నట్టు తెలిపింది. మరికొన్ని రోజుల్లోనే జరగనున్న ఈ వేలంలో మొత్తం 1,574 మంది క్రికెటర్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 1,165 మంది భారతీయ ఆటగాళ్లు కాగా.. 409 మంది విదేశీ క్రికెటర్లు ఉన్నారు. ఇందులో 320 క్యాప్డ్ ప్లేయర్లు, 1,224 అన్‌క్యాప్డ్ ప్లేయర్లు, 30 మంది అసోసియేట్ దేశాల ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలతో సంప్రదింపుల తర్వాత వేలంలోని ఆటగాళ్ల సంఖ్యను తగ్గించనున్నారు. రికార్డు స్థాయి ధరకు ఫ్రాంచైజీలు కొనుగోలు చేస్తాయని భావిస్తున్న స్టార్ ప్లేయర్లు రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌తో తమ పేర్లను లిస్ట్ చేసుకున్నారు. ఇక రాజస్థాన్ రాయల్స్ విడుదల చేసిన రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్ కూడా రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌తో పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ బేస్ ధరలో పేర్లు నమోదు చేసుకున్న ఆటగాళ్ల జాబితాలో జేమ్స్ ఆండర్సన్, ఖలీల్ అహ్మద్, దీపక్ చాహర్, వెంకటేష్ అయ్యర్, అవేష్ ఖాన్, ఇషాన్ కిషన్, ముఖేష్ కుమార్, భువనేశ్వర్ కుమార్, ప్రసిద్ధ్ కృష్ణ, టీ నటరాజన్, దేవదత్ పడిక్కల్, కృనాల్ పాండ్యా, హర్షల్ పటేల్, అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ సిరాజ్, ఉమేష్ యాదవ్ కూడా ఉన్నారు. గత ఐపీఎల్ వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ రికార్డు స్థాయిలో రూ.24.50 కోట్లకు కొనుగోలు చేసిన స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ కూడా ఈ కేటగిరిలోనే పేరు నమోదు చేసుకున్నాడు. అత్యధిక బేస్ ప్రైస్ కేటగిరి ఇవే కావడం గమనార్హం. రూ.75 లక్షల బేస్ ప్రైస్ కేటగిరిలో టీమిండియా యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ ఉన్నాడు. పృథ్వీ షా కూడా ఈ కేటగిరిలో పేర్చు లిస్ట్ చేసుకున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటుతున్న చాలా మంది ప్లేయర్ల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. కాగా రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఐపీఎల్ వేలంలో పేరు కనిపించలేదు. అయితే ఆశ్చర్యకంగా ఇంగ్లండ్ దిగ్గజం జేమ్స్ అండర్సన్ రూ.1.25 కోట్ల బేస్ ధరతో తన పేరుని రిజిస్టర్ చేసుకున్నాడు.

# సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు భారత్

## కసరత్తు చేస్తున్న భారత్ ఆటగాళ్లు

**మెల్‌బోర్న్,నవంబర్6(తెలంగాణ వీణ):**

న్యూజిలాండ్ సిరీస్ ఓటమితో అటు భారత ఆటగాళ్లతో పాటు ఇటు అభిమానులు కూడా తీవ్ర నిరాశకు లోనయ్యారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి టాప్ ప్లేయర్లు ఉన్నా టీమ్‌ను కాపాడలేకపోవడం ఏంటని అంతా నివ్వెరపోతున్నారు. ఈ ఓటమి గాయం నుంచి బయటపడేందుకు సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ రూపంలో భారత జట్టుకు మంచి అవకాశం దొరికింది. ఇందులో గెలిచి అభిమానులకు సాంత్వన కలిగించే ఛాన్స్ లభించింది. భారత్-ప్రొటీస్ మధ్య టీ20 సిరీస్‌కు సర్వం సిద్ధమైంది. నాలుగు మ్యాచ్‌ల ఈ సిరీస్ కోసం ఇప్పటికే సఫారీ గడ్డ మీద కాలుమోపిన యంగ్ ఇండియా ప్రాక్టీస్‌లో మునిగిపోయింది. టీ20 రెగ్యులర్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ సిరీస్‌లో భారత జట్టును ముందుండి నడిపించనున్నాడు. అటు సౌతాఫ్రికా టీమ్‌ను ఎయిడెన్ మార్క్రమ్ లీడ్ చేయనున్నాడు. టీ20 వరల్డ్ కప్-2024 ÷నైల్ తర్వాత ఈ రెండు జట్లు తలపడటం ఇదే మొదటిసారి కావడంతో సిరీస్ మీద సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సిరీస్‌లోని మ్యాచులను ఫ్రీగా చూసేయొచ్చు. జియో సినిమా యాప్‌లో ఈ మ్యాచులను ఉచితంగా చూడొచ్చు. స్పోర్ట్స్ 18 నెట్‌వర్క్‌లోనూ భారత్-సౌతాఫ్రికా సిరీస్ మ్యాచుల్ని చూడొచ్చు. ఇంక నవంబర్ 8 నుంచి మొదలయ్యే ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌కు డర్బన్ ఆతిథ్యం ఇస్తోంది. 10వ తేదీన జరిగే రెండో మ్యాచ్‌కు గెబెరా హోస్ట్‌గా ఉంది. మూడో మ్యాచ్ నవంబర్ 13న, ఆఖరి టీ20 నవంబర్ 15న జరగనున్నాయి. కివీస్‌తో సిరీస్‌లో ఓడాం కాబట్టి ప్రొటీస్ మీద నెగ్గడం సూర్య సేనకు కీలకంగా మారింది. అటు ప్రపంచ కప్ ÷నైల్ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని సౌతాఫ్రికా చూస్తోంది. దీంతో సిరీస్‌లోని మ్యాచ్‌లు మరింత ఉత్కంఠతో సాగడం ఖాయంగా కనిపిస్తోంది.



# ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ పట్టుదల

## ఇప్పటికే ఎల్‌వోసి సమర్పణ

## అంతర్జాతీయ మద్దతు కూడగట్టే పని

**న్యూఢిల్లీ,నవంబర్6(తెలంగాణ వీణ):**

ఒలింపిక్స్ ఆతిథ్యానికి పట్టుదలగా ఉన్న భారత్ ఆ దిశగా ఓ అడుగు వేసింది. 2036 ఒలింపిక్స్, పారాలింపిక్స్ నిర్వహణకు సంబంధించి ఆసక్తి వ్యక్తీకరణ ఎల్‌వోఐ లేఖను అందజేసింది. ఈమేరకు లేఖను అక్టోబరు ఒకటిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి భారత ఒలింపిక్ సంఘం పంపింది. 'ఈ మహదావకాశం దేశానికి గణనీయమైన ప్రయోజనం చేకూరుస్తుంది. ఆర్థికాభివృద్ధికి ఊతం ఇవ్వడంతోపాటు, సామాజిక పురోగతికి, యువత సాధికారితకు దోహదం చేస్తుంది' అని కేంద్ర క్రీడాశాఖ పేర్కొంది. 2036 విశ్వక్రీడలకు ఆతిథ్యమివ్వాలన్న ఆకాంక్షను ప్రధాని మోదీ గత ఏడాది వ్యక్తంజేసిన విషయం తెలిసిందే. వచ్చే సంవత్సరం ఐఓసీ ఎన్నికలు జరిగాక 2036 ఒలింపిక్స్ వేదికపై నిర్ణయం తీసుకుంటారు. సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ సహా పలు దేశాలనుంచి భారత్ తీవ్రమైన పోటీ ఎదుర్కొంటోంది. లేఖ సమర్పించడమంటే..ఒలింపిక్స్ ఆతిథ్య దేశం ఎన్నిక ప్రక్రియలో 'అనధికార చర్చల' నుంచి 'నిరంతర సంప్రదింపుల' దిశగా అడుగులు పడినట్టే. ఈ దశలో ఆయా దేశాల ఒలింపిక్స్ నిర్వహణ సత్తాపై అధ్యయనాన్ని ఐఓసీ ప్రారంభిస్తుంది. ఇందులో భాగంగా మానవ హక్కులు, సామాజిక వ్యాపార బాధ్యత, ప్రకృతి పరిరక్షణ ద్వారా సుస్థిర సాధించడం.. తదితర అంశాలను ఐఓసీ సునిశితంగా పరిశీలిస్తుంది. ఇక..ఒలింపిక్స్ నిర్వహించాలన్న భారత ప్రతిపాదనకు ఐఓసీ చీఫ్ థామస్ బాచ్ సంపూర్ణంగా మద్దతు పలుకుతుండడం విశేషం. 2010లో ఢిల్లీ కామన్వెల్త్ క్రీడల ద్వారా చివరిసారిగా భారత్ ఓ పెద్ద క్రీడా సంరంభానికి ఆతిథ్యం ఇచ్చింది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య నగరం రేసులో అహ్మదాబాద్ ముందంజలో ఉన్నట్టు తెలిసింది. కాగా..ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష సహా పలువురు ఉన్నతస్థాయి దేశ క్రీడా పరిపాలకులు పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా మన దేశానికి మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేశారు. ఒలింపిక్స్ ఆతిథ్యం దక్కించుకోవడంలో సఫలమైతే..స్వదేశీ క్రీడలు ఖోఖో, కబడ్డీ, యోగాలను కూడా విశ్వక్రీడల్లో ప్రవేశపెట్టాలని భారత్ యోచిస్తోంది.



# ఐపీఎల్‌పై మోజు..

## వేలంలో ఇటలీ క్రికెటర్



పొట్టి క్రికెట్ లీగ్స్‌లో పాపులర్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడాలనేది ప్రతి క్రికెటర్ కల. ఒక్క సీజన్ ఆడినా చాలు ఆదాయానికి ఆదాయంతో పాటు జాతీయ జట్టుకు ఆడే అవకాశం.. ఆపై ప్రకటనలు ఇలా ఆటగాళ్లకు బోలెడన్ని లాభాలు ఉంటాయి. అందుకనే ఐపీఎల్ వేలంలో ఎందరో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. ఈసారి ఇటలీ దేశం నుంచి తొలిసారి వేలంలో పాల్గొంటున్న యువ ఆటగాడి పేరు మార్మోగిపోతోంది. అతడి పేరు.. థామస్ జాక్ డ్రాకా ఇటలీ తరఫున తొలిసారి ఐపీఎల్ వేలంలో నిలిచిన థామస్‌కు 24 ఏండ్లు. ఈ పొడగరి పేసర్ రూ.35 లక్షల కనీస ధరకు తన పేరు రిజిష్టర్ చేసుకున్నాడు. మరి, అతడిని ఎవరైనా కొంటారా? లేదా? అనేది నవంబర్ 24, 25వ తేదీల్లో తెలియనుంది. థామస్ జాక్‌కు అంతర్జాతీయ టీ20ల అనుభవం తక్కువే.





# బిగ్‌బాస్ హౌస్ నుంచి బయటకొచ్చిన గంగవ్వ..?

## ఆరోగ్య కారణాలతో సెల్ఫ్ నామినేషన్

బుల్లితెర ప్రేక్షకుల ఫేవరేట్ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 రసవత్తరంగా సాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తొమ్మిది వారాలు కంప్లీట్ చేసుకున్న ఈ షో పదో వారంలోకి ఎంటర్ అయ్యింది. ఇక ఈ వారం నామినేషన్స్ కూడా రసవత్తరంగా సాగుతున్నాయి. ఇక ఈ వారం ఏడుగురు నామినేషన్ కంటెస్టెంట్స్ ఉన్నారు. నిఖిల్, పృథ్వీ, యష్మీ, ప్రేరణ, విష్ణుప్రియ, హరితేజ, గౌతమ్ నామినేషన్స్‌లో ఉన్నారు. అయితే ఈ వారం హౌజ్ నుంచి వెళ్లేవారిలో గంగవ్వ కూడా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. గత సీజన్‌లో మెయిన్ కంటెస్టెంట్ గా అడుగు పెట్టిన గంగవ్వ హౌస్ వాతావరణానికి అలవాటుపడలేకపోయింది. దీంతో మధ్యలోనే హౌజ్ నుంచి బయటకు వచ్చింది. అయితే మళ్లీ ఈ సీజన్‌లో వెల్డ్ కార్డు ద్వారా ఎంట్రీ ఇచ్చి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇక వచ్చి రాగానే ఫిజికల్ టాస్కుల్లో గెలిచి కంటెస్టెంట్‌లతో పాటు ప్రేక్షకులకు షాక్ ఇచ్చింది గంగవ్వ. అయితే గంగవ్వ వయసు దృష్ట్యా ఫిజికల్ టాస్కులు ,గేమ్స్ లో పార్టిసిపేట్ చేయడంపై దూరం పెట్టాడు బిగ్ బాస్. ఇదిలావుంటే హౌజ్‌లో ఉంటున్న గంగవ్వకు మళ్లీ అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలుస్తుంది. ఒళ్లు నొప్పులు, కాళ్ల నొప్పులు తనను ఇబ్బంది పెడుతున్నయంటూ గత శనివారం ఎపిసోడ్‌లో నాగార్జునతో తన బాధ చెప్పుకుంది. ప్రస్తుతం గంగవ్వ పరిస్థితి చూస్తుంటే.. సెల్ఫ్ ఎలిమినేషన్ ద్వారా మళ్లీ హౌస్ నుంచి బయటకు పోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ వారం నామినేషన్ అయిన వారిలో ఎక్కువ ఓటింగ్‌తో గౌతమ్ మొదటి స్థానంలో ఉండగా.. నిఖిల్ రెండో స్థానంలో ఉన్నాడు. మరోవైపు యాంకర్ విష్ణు ప్రియ, హరితేజ చివరి రెండుస్థానలతో డేంజర్ జోన్‌లో ఉన్నారు.



# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. అతడిపై నంద్యాలలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఏపీ అసెంబ్లీ ఎలక్షన్స్(2024) సమయంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసును కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గత నెల 25న విచరాణకు రాగా.. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అంతేగాకుండా ఈ కేసుకు సంబంధించి నవంబరు 6న తుది తీర్పు ఇవ్వనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. దీంతో నేడు ఈ కేసు విచారణకు రాగా.. అతడిపై ఉన్న కేసును కొట్టివేసింది. అసలు ఏం జరిగిందంటే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ నంద్యాల శాసనసభ వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఇంటికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన్ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అయితే ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నంద్యాలలో అల్లు అర్జున్, శిల్పా రవి ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులకు రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. ఆర్వో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అల్లు అర్జున్, శిల్పా రవిలపై కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 188 కింద ఈ కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 71/2024గా కేసు రిజిస్టర్ చేసినట్టు సమాచారం.

# కోర్టు మెట్లు ఎక్కిన మరో సెలబ్రిటీ కపుల్స్

ఈ మధ్య కాలంలో సెలబ్రిటీ కపుల్స్ డైవర్స్ సినీ వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒక సౌత్ ఇండియాలోని చిన్న ఇండస్ట్రీ నుండి వచ్చి పాన్ ఇండియా వైడ్‌గా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఓ హీరో ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. విడాకుల విషయం కాకున్నా ఆ సెలబ్రిటీ కపుల్ కోర్టుకి వెళ్లి వింతండవాదం చేశారు. ఆ స్టార్ హీరోతో పాటు ఆమె కూడా మంచి క్రేజ్ ఉన్న హీరోయిన్. ఇంతకీ ఆ సెలబ్రిటీ కపుల్ ఎవరు.. వారి మధ్య ఏమైందంటే.. 'కెజిఎఫ్' సినిమాతో దేశ వ్యాప్తంగా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న కన్నడ స్టార్ హీరో 'యశ్'. అతని భార్య రాధికా పండిట్ కూడా హీరోయిన్ గా మంచి పేరు సంపాదించుకుంది. అయితే వీరిద్దరూ తాజాగా కోర్టు మెట్లెక్కారు. కానీ.. అది విడాకుల విషయమో, మరో గొడవో కాదు జస్ట్ యాడ్ కోసం. యశ్ లాయర్ ఒక ప్రముఖ ఆయిల్ కంపెనీ కోసం ఒక ప్రకటన చేశారు. ఇందులో యశ్ వైఫ్ రాధికా పండిట్ మోసపోయిన కస్టమర్ పాత్రలో నటించింది. కాగా కంపెనీ యొక్క నిజమైన వంట నూనెను నిరూపించడానికి యశ్ వాదించాడు. ఈ రియల్ లైఫ్ కపుల్ రీల్ లైఫ్ లో కూడా కలిసి నటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయిపోతున్నారు. మరోవైపు యశ్.. తదుపరి చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవి, కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అద్వాణీ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిలో ఒకరు హీరోయిన్‌గా నటించే ఛాన్సెస్ ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ నిమిత్తం భారీ సెట్లు వేశారు. అది కూడా ఫారెస్ట్ భూమిలో. ఇదే ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. యష్ నటిస్తున్న ఈ 'టాక్సిక్' మూవీ చిత్రం కొన్ని రోజుల క్రితం బెంగళూరులోని %ఎమ్‌% ల్యాండ్స్‌లో ప్రారంభమైంది. ఇక్కడ భారీ సెట్‌ను వేశారు మేకర్స్. అయితే ఈ సినిమా షూటింగ్ కోసం ఆ భూమిలో చెట్లన్నీ నరికేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రభుత్వాధికారులు అక్కడ దిగారు.



# మిస్టర్ బచ్చన్ సినిమాపై రానా సెటైర్లు




ఇండియన్ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక యూఏఈ రాజధాని అబుదాబిలో గత నెల అంగరంగా వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. కాగా దీనికి సంబంధించిన ఫుల్ వీడియోను ఐఫా నిర్వాహకులు తాజాగా విడుదల చేశారు. ఇక ఈ అవార్డుల వేడుకలో దగ్గుబాటి రానాతో పాటు హనుమాన్ ఫేం తేజ సజ్జా హోస్ట్‌లుగా చేసి సినీ తారలతో పాటు ప్రేక్షకులను అలరించారు. అయితే ఈ వేడుకలో రానా, తేజ సజ్జా రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాపై పంచ్‌లు వేయగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఈ ఏడాది హైయెస్ట్ హై చూసారు లోయెస్ట్ లో కూడా చూసారు. అంటూ అనగా.. తేజ సజ్జా ఉండి.. హైయెస్ట్ హై కల్కి.. మరి లోయెస్ట్ లో అనగానే రానా ఉండి మిస్టర్ బచ్చన్ అంటూ కామెంట్ చేశాడు. దీంతో ఈ సెటైర్ బాగా పేలింది. సోషల్ మీడియాలో కూడా ఎక్కడ చూసిన ఇదే కనిపిస్తుంది. అయితే ఈ విషయం హరీశ్ శంకర్ వద్దకు కూడా చేరగా.. దీనిపై రిప్లయ్ ఇచ్చాడు. ఒక అభిమాని ఈ వీడియోను పోస్ట్ చేస్తూ.. మళ్లీ రవితేజతో హిట్టు ఎప్పుడు కొడతావు అన్న అంటూ హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశాడు. దీనికి హరీశ్ సమాధానమిస్తూ.. ఎన్నో విన్నాను తమ్ముడు అందులో ఇది ఒకటి. అన్ని రోజులూ ఒకేలా ఉండవు నాకైనా ఎవరికైనా అంటూ రాసుకోచ్చాడు. దీంతో ఇది చూసిన నెటిజన్లు హర్ట్ అయినట్లు ఉన్నాడు అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# యంగ్ చాప్ నందమూరి తారక రామారావు స్పెషల్ పోస్టర్ విడుదల

## పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన డైరెక్టర్




లెజెండరీ నటుడు ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు నటుడిగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌ని దీపావళి కానుకగా విడుదల చేసిన విషయం తెలిసిందే. యంగ్ చాప్ నందమూరి తారక రామారావు పుట్టిన రోజు కావడంతో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి స్పెషల్ పోస్టర్ తో పాటు స్పెషల్ మెసేజ్ ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లోస్టైలిష్ లుక్‌లో ఎన్టీయార్ ఆకట్టుకుంటున్నాడు. అందరికీ నమస్కారం, 'అడవి రాముడు' సినిమాలో విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారి పాత్ర.. అడవికి తిరిగి రాక సందర్భంగా.. 'ఎన్నాళ్లకెన్నాళ్లకెన్నాళ్లకు.. ఎన్నెల్లు తిరిగొచ్చే మాకళ్ళకు..' అని పాడుకుంటూ గూడెం ప్రజానీకం సంబరాలు చేసుకున్న చందాన.. డైనమిక్ డైరెక్టర్ 'వై.వి.ఎస్.చౌదరి'గారి దర్శకత్వంలో మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ ' సంస్థ.. విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.' గారి ముని మనవడు 'నందమూరి తారక రామారావు'ని కథానాయకుడిగా పరిచయం చేస్తూ.. ఇటీవల విడుదల చేసిన 'షో రీల్'కు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'తెలుగు' సినిమా ప్రేక్షకులు మరియూ 'నందమూరి' వంశ వీరాభిమానులు, ఇతర 'తెలుగు' కథానాయకుల అభిమానులందరూ 'బ్రహ్మరథం' పట్టారు. అంతేకాకుండా.. 'నందమూరి' కుటుంబానికి సంబంధించిన 'ప్రతి ఒక్కరూ' వ్యక్తిగతంగానూ.. మరియూ శ్రీమతి 'నారా భువనేశ్వరి' గారు, 'కళ్యాణ్ రామ్' గారు, 'నందమూరి తారక రామారావు' గార్లు.. సోషల్ మీడియా ద్వారా.. ఇంకా అనేకమంది సినీ, రాజకీయ, వ్యాపార మరియూ ఇతర రంగాల ప్రముఖులెందరో.. మా 'నందమూరి తారకరామారావు' (ఎన్.టి.ఆర్.)ని ఆశీర్వదిస్తూ, అభినందిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

# కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సాయి దుర్గతేజ్

కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ స్టార్ నటుడు సాయి దుర్గ తేజ్ దర్శించుకున్నారు. అలిపిరి నడక మార్గం గుండా తిరుమల చేరుకున్న సాయి దుర్గ తేజ్.. బుధవారం ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి.. పట్టువస్త్రంతో సత్కరించారు. మరోవైపు అల్లు అర్జున్ సతీమణి స్నేహ రెడ్డి కూడా ఇవాళ తిరుమలేశుడిని దర్శించుకున్నారు. కాగా, సాయి దుర్గ తేజ్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం 18. రోహిత్ కేపీ దర్శకత్వం (డెబ్యూ) వహిస్తున్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నారు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోంది.



# మూడు భాగాలుగా 'రామాయణ'

## మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి



రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written